# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 399 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.29.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## జులై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త రూల్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

జులై 1 నుంచి అమల్లోకి రానున్నకొత్త రూల్స్ ఇవే పి ఏ ఎన్ కార్డు తీసుకోవాలంటే ఆధార్ తప్పనిసరి రూ.50 వేలకుపైన యుటిలిటీ పేమెంట్స్, రూ.10 వేలకు పైబడి వ్యాలెట్ లోడింగ్ కు హెచ్ డి ఎఫ్ సి 1% ఫీజు వసూలు చేయనుంది ఆధార్ అథెంటికేషన్ చేసిన వారికి మాత్రమే రైల్వే తత్కాల్ టికెట్స్ బుకింగ్ ఏజెంట్లకు అరగంట తర్వాతే తత్కాల్ టికెట్స్ బుకింగ్ మెయిల్/ఎక్స్ (ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ టికెట్లపై కి.మీ.కు పైసా, ఏసీకి 2 పైసల ధర పెంపు ఎంజీ కార్ల ధరలు పెంపు, గ్యాస్ ధరల్లో మార్పు

## నేడు ఓ ఆర్ ఆర్- కొండాపూర్ పి జె ఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

ఫ్లైఓవర్ ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి ఓ ఆర్ ఆర్- కొండాపూర్ మధ్య అత్యాధునిక మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణం 1.2 కిమీ పొడవు, 24 మీటర్ల వెడల్పు, 6 లేన్లతో ఫ్లైఓవర్ రూ.182 కోట్లతో నిర్మాణమైన పి జె ఆర్ ఫ్లైఓవర్ ఇప్పటికే ఉన్న 2 ఫ్లైఓవర్ లపై నిర్మించిన మూడోస్థాయి ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీరనున్న ట్రాఫిక్ కష్టాలు .

## పీజేఆర్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

అత్యాధునిక హంగులతో మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం రూ. 182.72 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణం ఓఆర్ ఆర్ – కొండాపూర్ మధ్య సునాయాస ప్రయాణం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మెరుగైన కనెక్టివిటీ. గచ్చిబౌలి జంక్షన్ వద్ద గణనీయంగా తగ్గనున్న ట్రాఫిక్.

## మహాన్యూస్ పై దాడిని ఖండించిన ఏపీ సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 28**

ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నాను

## పరిశ్రమల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, టీజీఐసీసీ వైస్ చైర్మన్ శశాంక్ ఫ్యూచర్ సిటీ భూ సేకరణ తొందరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశం డేటా సెంటర్ల ఏర్పాటు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన పెట్టుబడుల కోసం రాష్టానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ వెనక్కి వెళ్లడానికి వీలు లేదన్న రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడి భూములు ఇవ్వడానికి ఒప్పించాలన్న సీఎం ఫ్యూచర్ సిటీలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం.

## బి ఆర్ ఎస్ నాయకులపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క

**ములుగు నివాస్ న్యూస్ జూన్ 29**

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత పదివేలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇల్లు కట్టించి ఇచ్చారో ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ధర్నాలు నిరసనలతో నే దా నే గో నాయకులు నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వన్నీ బదలం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ములుగు జిల్లా లోని గణేష్ లాల్ పల్లి వయా జీవనతరావు పల్లి మీదుగా డబుల్ లైన్ రోడ్డు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను మంత్రి సీతక్క



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా కలెక్టర్ దివాకర్, మరియు సీతక్క అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## కోయ జాతి బిడ్డనైన నాకు మంత్రి పదవి తగ్గడాన్నీ జీర్ణించుకోలేకపోతున్న బి ఆర్ ఎస్ నాయకులు మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

నా మూలాలు, ప్రజల కోసం నేను చేసిన పోరాటాలు మరిచిపోలేదు కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క ములుగు జిల్లా ఏటూరు నాగారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క మావోయిస్టుల లేఖపై స్పందించారు. అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు. అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయి, మహిళపై అసభ్య పదజాలాన్ని వినియోగించడం ఆవేదన కలిగిస్తోందనీ అన్నారు. ఒక మహిళను పట్టుకుని సిగ్గులేదా అని రాయడం ఏం జర్నలిజం..? నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను.. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పని చేశాయి, అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయి. ఒక కోయ మహిళలకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందన్నారు. 75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారు. నా వ్యక్తి గత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారు. జీవో 49 తో అటవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించాను. మా జీవితాలకు గొడ్డలి పెట్టు లాంటి జీవోను రద్దు చేయాలని కోరాను, గిరిజన సంక్షేమ మంత్రి కాకున్నా..పార్టీలకు అతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49 ను రద్దు చేయాలని తీర్మాణించామన్నారు. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసి అడవి బిడ్డనే, వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం. ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశాను. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నాను. అడవి బిడ్డల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ.తో, ప్రిన్స్ పల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పీసీసీఎఫ్ సువర్ణ తో స్వయంగా మాట్లాడాను, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హామీ ఇచ్చారన్నారు. ప్రతిపక్షంలోనైన అధికార పక్షంలోనైనా నాదొకటే



నినాదం కొత్త అడవి కొట్టొద్దు. పాత అడవిని వదిలిపెట్టదు అన్నదే నా విధానం. అప్పుడైనా ఇప్పుడైనా అదే నా పోరాటం అన్నారు. నా నియోజకర్గంలో కొంతమంది అడవి అధికారులు ఆదివాసి గుడిసెల మీద దాడి చేశారు. ఘటన నా దృష్టికి రాగానే అధికారులకు ఫోన్ చేసి వెనక్కు పంపించి వేశాను. సొంత నిర్ణయాలతో అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకుంటాము. ప్రజలకు న్యాయం చేస్తున్నాం.ఎక్కడ కూడా మా బాధ్యతలను విస్మరించలేదు, ఆదివాసులు, అట్టడుగు వర్గాలు, కష్టాల్లో ఉన్న ప్రజల కోసం నిలబడతాం. బీఆర్ఎస్ హయాంలో ఆదివాసులపై దాడులు చేశారు..ఇప్పుడు లేని ప్రేమ ఒలక బోస్తున్నారు. చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టారు.చెట్లకు కట్టేసి కొట్టారు.ఇప్పుడు మోసలి కన్నీరు కారుస్తున్నారు, పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పోడు సమస్యలను పరిష్కరించలేదు. మీ హయంలో అడవిబిడ్డలకు ఇండ్లు ఇస్తే సమస్యలే ఉత్పన్నం కాకపోవు, ఒక ఆదివాసి బిడ్డను టార్గెట్ చేశామని సంబరపడుతున్నారు. మావోయిస్టుల లేఖను అడ్డం పెట్టుకొని నన్ను అవమానిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. నన్ను ఓడించేందుకు వంద కోట్లు ఖర్చు చేశారు.. అయినా ములుగు ప్రజలు నాకు రికార్డు మెజార్టీ ఇచ్చారు. ప్రజలిచ్చిన మంత్రి పదవితో ఏజెన్సీ ప్రజలు, పేదలను అభివృద్ధి పరుస్తున్నాము. దేశంలో, రాష్ట్రంలో ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగంలో అనేక హక్కులు అధికారాలు పొందుపరచడంలో నెహ్రూ గా అంబేద్కర్ ఎంతో కృషి చేసారు. వారి వల్లే మాకు హక్కులు దక్కాయి.వాటిని పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటానన్నారు

## మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళి. ఉచిత కంటి పరీక్షల (ఐ-స్క్రీనింగ్) క్యాంప్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతిని పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పీవీ జ్ఞానభూమి వద్ద పీవీ కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ."పీవీ నరసింహారావు దేశానికి అనేక విప్లవాత్మక సంస్కరణలు చేశారు. విద్యా రంగంలో నవోదయాలు, గురుకులాల స్థాపనతోపాటు సమూల మార్పులు తీసుకొచ్చారు. ఆర్థికంగా దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలబడేలా మార్గదర్శనం చేశారు అని పేర్కొన్నారు. పీవీ స్వగ్రామమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగరలో ఆయన స్మారకవనం నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించిన మంత్రి, వచ్చే జయంతి నాటికి మెమోరియల్ సెంటర్, మ్యూజియంతోపాటు అన్ని మౌలిక వసతులు పూర్తి చేస్తాం,అని తెలిపారు. మా గురువు చొక్కారావుకు పీవీ అత్యంత సన్నిహితులు. కింది స్థాయి నుండి



దేశ ప్రధానిగా ఎదిగిన అరుదైన నాయకుడు ఆయన. నేటి యువతకు పీవీ జీవితం ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆర్థిక, విద్యా రంగాల్లో చేసిన సంస్కరణలు దేశానికి మార్గదర్శకం. అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నివాళి కార్యక్రమానంతరం మంత్రి ఉచిత ఐ-స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో పలువురు ప్రజలు తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# జాగృతి కి తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం మద్దతు......



హైదరాబాద్ జూన్ 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

తెలంగాణ వడ్డెర సంఘం మద్దతు గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు దండవుల స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని తెలంగాణ వచ్చినాక కూడా తెలంగాణ రాష్ట్రంలో మా యొక్క కులానికి రాజకీయంగా ఉద్యోగ పరంగా వెనుకబడిన కులం కాబట్టి మాకు అసెంబ్లీలో గాని పార్లమెంట్లో గాని ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎమ్మెల్సీ గాని ఒక ఎంపీ గాని ప్రాతినిధ్యం లేదు మా యొక్క కులం రాజకీయంగా వెనుకబడ్డ కులం కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినంకనే స్థానిక సంస్థలకు ఎలక్షన్ పోతాన్ని హామీ ఇవ్వడం జరిగింది. అట్టి హామీని నిర్వహించిన కనే స్థానిక ఎలక్షన్లకు పోవాలని మా యొక్క సంఘం కెళ్ళి డిమాండ్ చేస్తున్నాం అట్టి రిజర్వేషన్ కావడం వల్ల మా యొక్క కులానికి రాజకీయంగా ఉద్యోగపరంగా న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయి.....

# ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చేరు: జూన్ 28 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఇటీవల నియమితులైన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీలు, గనులు,భూగర్భశాస్త్ర శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీనాయకులతో కలిసి సోమాజిగూడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్ ,పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రాధాన్యతలపై మంత్రి తో చర్చించారు.

# దారుణం. కన్నతల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కుమారుడు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 28

తెలంగాణ వరంగల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన సతీష్ తన తల్లి వినోద(50)పై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. తీవ్ర గాయాలైన వినోదను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. సతీష్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఆస్తి పంపకాల విషయంలో సతీష్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ దాడి

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ దాడికి పూనుకుందని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. రాజ్యాంగంలోని సెక్యులర్, సోషలిజం పదాలను తొలగించాలన్న ఆర్ఎస్ఎస్ డిమాండ్‌ను ఎఐఎడబ్ల్యుయు తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. శనివారం కోల్‌కతాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్యులర్, సోషలిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ చేసిన డిమాండ్ భారత రాజ్యాంగ ఆత్మను చిదిమేయడమేనని పేర్కొన్నారు. దేశాన్ని మత, కులాధిపత్యం, కార్పొరేట్ రాజ్యం వైపు నెట్టే అతిప్రమాదకరమైన కుట్రలో భాగమే అని విమర్శించారు. పేదల హక్కులను నాశనం చేయాలన్న ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి డిమాండ్లను ఆర్ఎస్ఎస్ లేవనెత్తుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యతతో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి కీలకమైన లక్ష్యాలను తొలగించాలన్న డిమాండ్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని సూచించారు. శ్రమజీవుల హక్కులు, పౌర హక్కులు, స్వేచ్ఛ కోసం హిందుత్వ శక్తులు నుండి దేశాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. అట్టడుగు వర్గాలు, గ్రామీణ పేదలు, వర్గాల పోరాటాలను అఖిల భారత ఉద్యమంగా విస్తరించాలని సూచించారు.

# గుండెపోటుతో గీత కార్మికుడు మృతి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శనివారం గీత కార్మికుడు ఎల్లా గౌడ్(62) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు.ఎల్లా గౌడ్ కు భార్య అంజమ్మ, ముగ్గురు కుమారులు శివరాజ్ గౌడ్,రాము, లక్ష్మణ్ తోపాటు ఒక కుమార్తె గౌతమి ఉన్నారు.ఈ సందర్భంగా శనివారం ఎల్లా గౌడ్ పార్థివ దేహానికి గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్,నాయకులు కాటం అశోక్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,వెంకప్ప గౌడ్,శివప్ప గౌడ్,ఎం.వెంకటేష్ గౌడ్, రామలింగం గౌడ్ లు పుష్పగుచ్చం వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గీత వృత్తినే నమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబానికి,గీత కార్మికులకు తీరని లోటు జరిగిందని వారు పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం గీత కార్మికుడు ఎల్లా గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.

# బ్రహ్మశ్రీ మారేపల్లి నాగ వెంకట శాస్త్రి జనయిత్రి దంపతుల దాతృత్వం గొప్పది:లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్.





నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ వారు అమెరికాలో స్థిరపడి ఈ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యంగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టి రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు వారి సోదరులు సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన సీతారామశాస్త్రి గారి చేతుల మీదుగా చేపడతానని తెలియజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూణెం. నాగేశ్వరరావు,విశ్రాంత ప్రధానోపాచార్యులు బత్తుల కృష్ణయ్య,దండమూడి ధర్మారావు,పంచాయతీ కార్యదర్శి వంశీ,గ్రామస్తులు వీర చారి,ప్రవీణ్ ,శర్మ రామచంద్ర కళాశాల అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్‌న్యూస్‌వ్యవసాయ కూలీల ఖాతాల్లోకి రూ.6,000




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

హైదరాబాద్: 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పెండింగ్ నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమైంది. జులై మొదటి వారంలో పెండింగ్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. రైతులకు పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం.. ఇప్పుడు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం చేసే అంశంపై ఫోకస్ పెట్టింది. ఈ పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా రెండు విడతల్లో రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పటికే మొదటి విడతలో 83,887 మందికి రూ.6 వేల చొప్పున జమ చేసింది. మిగిలిన 4,45,304 మందికి రూ.261 కోట్లు విడుదల చేయనుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ఉండి, కనీసం 20 పని దినాలు పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులు. రాష్ట్ర వ్యాప్తంగా 5,19,191 మంది ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం ఇప్పటికే తేల్చింది. ఇక ఇటీవల రైతు భరోసా చెల్లింపులను ప్రభుత్వం 9 రోజుల్లోనే పూర్తి చేసింది. ఈ క్రమంలో ఆత్మీయభరోసా పెండింగ్ నిధులు విడుదల చేయాలనే ప్రతిపాదన వచ్చింది. పంచాయతీ ఎన్నికలకు కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా చెల్లిస్తే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.

# ఇస్నాపూర్ మార్కెట్ తైబజార్ టెండర్లను రద్దు చేయాలి

-హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్








పటాన్ చేరు: జూన్ 28 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఇస్నాపూర్ మున్సిపల్ మార్కెట్ కు నిర్వహించిన తైబజార్ టెండర్లను రద్దు చేసి తిరిగి వేలం నిర్వహించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డప్పు అరవింద్ ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రసీదులు ఇవ్వకుండా వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ నిర్ణయించిన రుసుము కంటే అధికమొత్తంలో టెండర్ దారులు వసూలు చేస్తున్నారని ఇది ముమ్మాటికి తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ఉల్లంఘనే అని టెండర్లను రద్దు చేసి తిరిగి నిర్వహించడమే కాకుండా గుత్తెదారు ని బ్లాక్ లిస్టులో చేర్చాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. భవిషత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మార్కెట్ లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి నిబంధననలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లను పొందుపరచాలని కోరడం జరిగింది. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువ నివాసం ఉండే ఈ ప్రాంతంలో తైబజార్ అధిక వసూళ్లు చేయడం వల్ల ఈ భారం పరోక్షంగా ప్రజల పైనే పడుతుందని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

# ఎం ఎన్ ఆర్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెరిమనీ వేడుకలు -ముఖ్యఅతిథిగా కాట సుధా



పటాన్ చేరు: జూన్ 28 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

అశోక్‌నగర్‌లోని ప్రముఖ విద్యాసంస్థ ఎం ఎన్ ఆర్ స్కూల్ లో ఇన్వెస్టిచర్ సెరిమనీ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థి నాయకులకు ప్రమాణస్వీకారం చేయించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమతి కాట సుధ మాట్లాడుతూ "నాయకత్వం అనేది కేవలం పదవికాదు, అది బాధ్యత. మీలోని ప్రతిభను గుర్తించుకొని, సమాజానికి సేవ చేసే మార్గాన్ని ఎంచుకోవాలి. మీరు చేసే ప్రతి పని సామాజిక పట్ల గౌరవంతో ఉండాలి," అని ఆమె అన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాలోత్ సురేష్ నాయక్.....

హైదరాబాద్ జూన్ 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగింది ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నూతన కమిటీ నియామకంలో మానుకోట జిల్లా కురవి మండలం రాజోలు గ్రామం బాలుతండాకు చెందిన మాలోత్ సురేష్ నాయక్ ను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు, ఈ పదవిలో మాలోత్ సురేష్ నాయక్ రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమాకానికి సహకరించిన జాతీయ కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ., ఈ రాష్ట్రంలో గిరిజన లంబాడీల సమస్యల కోసం పోరాడుతానని, రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా లంబాడాలకు అన్యాయం జరుగుతుందని వాటిని చూస్తూ సహించేది లేదని త్వరలోనే వాటిపై పోరాటం మొదలుపెడతానన్నారు. లంబాడీల పండుగలు, భాష, సాంప్రదాయం చాలా గొప్పవైనవని వాటిని పరిరక్షించే దిశగా జాతిని బిడ్డలను జాగ్రుతి పరిచి చైతన్య దిశగా నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రాష్ట్రంలో లంబాడీలను రిజర్వేషన్ నుండి తొలగించే ప్రయత్నం కుట్ర చాపకింద నీరులా జరుగుతంది. లంబాడీల పట్ల అలాంటి పిచ్చి ఆలోచనలు చేస్తే సేవాలాల్ సేన చూస్తూ ఊరుకోదని రాష్ట్రంలో గిరిజన లంబాడా తండాల్లోని ప్రతి బిడ్డను జాగ్రుతి పరిచి ఈ రాష్ట్ర




చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఉద్యమం సేవాలాల్ సేన చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో లంబాడీలకు చోటు కల్పించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రాష్ట్రంలో ఒక ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించాలన్నా గానీ తిరిగి అదే గద్దె నుండి దించాలన్న అది లంబాడీల వల్లే సాధ్యమనే విషయాన్ని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు గుర్తు పెట్టుకోవాలి అని గుర్తు చేశారు. గిరిజన లంబాడా జాతిని, జాతి బిడ్డల భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని లంబాడా సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు,అధికారులు నిస్వార్థంగా కృషి చేయాలని, అగ్రవర్ణ నాయకులకు ఊడీగం చేస్తూ బంజారా జాతి భవిష్యత్తును పణంగా పెట్టకూడదని సూచించారు. ఈ సందర్భంగా నూతన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద అవినీతి బాగోతం బట్టబయలు

## ఏసీబీ, ఆర్టీఏ సంయుక్త తనిఖీల్లో నిజాలు వెలుగులోకి

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 28 తెలంగాణలోని పలు ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద భారీగా అవినీతి జరుగుతున్నట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఇటీవల ఏసీబీ మరియు ఆర్టీఏ అధికారుల సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ బాగోతం బట్టబయలైంది. చెక్‌పోస్టుల్లో "హుండీ" మాదిరిగా డబ్బా ఏర్పాటు చేసి, లారీ డ్రైవర్ల నుంచి నగదు వసూలు చేస్తుండటం అధికారులు గుర్తించారు. డ్రైవర్లు స్వయంగా ఆ డబ్బాల్లో నగదు వేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు




తెలిసింది. ఆర్టీఏ సిబ్బంది నేరుగా కాకుండా, ప్రత్యేక ఏజెంట్ల ద్వారా వసూళ్లు చేస్తూ, వారికి రోజుకు రూ.8 వేల వరకూ కమీషన్ చెల్లిస్తున్నట్టు సమాచారం. ప్రతి చెక్‌పోస్టు వద్ద రోజుకు రూ.2.5 లక్షలకుపైగా అక్రమ వసూళ్లు జరుగుతున్నట్టు అధికారులు అంచనా వేశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన ఏసీబీ అధికారులు, ఆర్టీఏ కార్యాలయాల్లోని అవినీతి, చెక్‌పోస్టుల పనితీరుపై సమగ్ర నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి.కి శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు.




నివాస్ న్యూస్ ప్రతినిధి.వెనుకబడిన నారాయణపేట జిల్లాకు మరో మంత్రి పదవి అవకాశం రావడం జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం బృందం అభిలాషను వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విప్లవ వీరుడు భగత్ సింగ్ పుస్తకాన్ని మంత్రి కి బహుకరించారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సిపిఎం పార్టీగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతిపత్రంలో జిల్లాలో మక్తల్ నారాయణ పేట్, కొడంగల్ ఎత్తిపోతల తో పాటు వివిధ పథకాల కొరకు భూములు, ఆస్తులు కోల్పోయిన నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకు 2013 చట్టాన్ని జోడించి అమలు చేయాలని న్యాయమైన పరిహారం ఇవ్వాలని, జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యంగా కంసాన్పల్లి, మరికల్, లింగంపల్లి,పిడెం పల్లి, కాన్కుర్తి, కనుమనూర్, గుడేబల్లూర్ ,త్వరగా కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని, జిల్లా విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపట్టి పీజీ కాలేజీ ఏర్పాటు బీఈడీ టిటిసి ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి, ప్రతి మున్సిపల్ కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ప్రభుత్వ ఐటిఐ లను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల మరియు మహిళా జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో కొత్త లైబ్రరీ స్థాయి పెంచి బిల్డింగ్ నిర్మాణం చేయాలని అన్ని మండల కేంద్రాల్లో లైబ్రరీ సదుపాయాలు పెంచాలని, కస్తూర్బా, గురుకులాల సంఖ్యను జిల్లాలో పెంచాలని జిల్లాలో వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ కొరకు కేంద్రంపై అవసరమైన ఒత్తిడి తేవాలని, జిల్లాలో మక్తల్ నుండి నారాయణపేట్ మీదుగా యానగుంది వరకు, మరికల్ నుండి నారాయణపేట వరకు నాలుగు లైన్ల రహదారులను నిర్మించాలని జిల్లాలో బీటీ రోడ్లు లేని అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల సదుపాయం కల్పించాలని, 4,మున్సిపల్ కేంద్రాల్లో టౌన్ హాల్ నిర్మించాలని, జిల్లాలో సమర్థ నీటి వినియోగానికి వాగులపై గొలుసుకట్టు చెరువుల మధ్య చెక్ డ్యాములు నిర్మించాలని, జిల్లా కేంద్రంలో తక్షణం వైద్య సదుపాయాల కొరకు మెటర్నిటీ,చిల్డ్రన్స్, జనరల్ ఓపి మరియు ప్రత్యేక టీబి హాస్పిటల్ కొరకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే చేనేత అభివృద్ధికి మరియు మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మార్కెట్ సదుపాయాన్ని చేపపిల్లల పెంపకం కేంద్రాలను ప్రతి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ ప్రతినిధి బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజి లయ్యాగౌడ్, పుంజనూర్ ఆంజనేయులు, దామరగిద్ద మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్ ,సిపిఎం ఏరియా కమిటీ నాయకులు భరత్ కుమార్,బ్యాగరి నరసింహ, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగున్నర కోట్ల ప్రజల అభిమానాన్ని గెలిచిన అభినవ యువ గళం సాయిచంద్

## బి ఆర్ ఎస్ ఉద్యమకారుడు రామలింగం

నివాస్ న్యూస్ ప్రతినిధి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉవ్వెత్తున తెలంగాణ ఉద్యమం ఎగిసిపడే తరుణంలో తన మాట పాట ఆట అనే అభ్యుదయ గాన విద్వాంసుడు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన యువ స్వరంసాయిచంద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ముఖ్య మంత్రులు సైతం తెలంగాణ అంటే నిన్ను చంపేస్తాం అని ఎన్నోసార్లు భయపెట్టించిన భయపడని కలం గళం ఆయనకే సొంతం కేసీఆర్ సారథ్యంలో పాటకు ప్రాణం పోసిన సంగీత కళా ప్రావీణ్యుడు అమరచింతలో పుట్టి అమెరికా వరకు తన పేరును గుర్తు పట్టేలా ఎదిగిన గొప్ప గాయకుడు తెలంగాణ కళామాత తల్లి గుర్తుపెట్టుకునే విధంగా ఎన్నో పాటలు రాసి ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన మలిదశ ఉద్యమ గానగంధర్వుడు సాయి కెసిఆర్ కుటుంబంలో ఒకడి గా ఎదిగి అమరచింతను ఆత్మీయ కేసీఆర్ చింతగా ఒదిగిన ఆయన హరీష్ అన్న దీవెనలతో కేటీఆర్ ధైర్యంతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా భయపడినట్టు ఎదురోడ్డు నిలిచిన విజేత సాయి పూల పరిమళంలో ఎన్నో ప్రజా ఉద్యమ పోరాటంలో తెలంగాణ కలను ఒక దశలో ఎగిసిపడే నిప్పుకనిక లా ఎన్నో బంగారు అక్షరాలతో తెలంగాణ యువత భవిష్యత్తుకై అన్ని కుల మత బేధాలు లేకుండా తెలంగాణ వద్దు ఆంధ్ర నే ముద్దు అని అన్నవాళ్ళతో తన పాట రూపంలో కొట్లాడి ఉద్యమాన్ని ఏకం చేసిన ఘనత సాయిది





జై తెలంగాణ జై కేసీఆర్

జోహార్ సాయిచంద్.29..06..2025 రోజు అమర్చింత లో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అందరూ భాగమైన విజయ వంతం చేద్దాం సాయి మదిలో మక్తల్ నియోజకవర్గం వ్యాస కర్త.రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు మక్తల్ నియోజకవర్గం

# ఈ ప్రపంచంలోనే అతి పురాతనమైన రథయాత్ర పూరీ జగన్నాథుని రథయాత్ర

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

ఇది ఎన్ని వేల సంవత్సరాలకు ముందు మొదలైందో కూడా తెలియదు. అందుకే బ్రహ్మపురాణం, పద్మపురాణం, స్కందపురాణంలాంటి పురాణాలలో సైతం ఈ రథయాత్ర గురించి కనిపిస్తుంది. జులై 7న పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవం జరగనుండగా ఈసారి ఒకే రోజున నవయవ్వన వేడుక, నేత్రోత్సవం, ఘోషయాత్ర నేత్రపర్వంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. చివరిసారిగా 1971లో ఒకే రోజున మూడు వేడుకలు జరగ్గా 53 ఏండ్ల తర్వాత ఇది పునరావృతమైంది. ప్రపంచంలో ఏ గుడిలో అయినా ఉత్సవ విగ్రహాలను మాత్రమే ఊరేగింపుకి వాడతారు. కానీ పూరీలో అలాకాదు! సాక్షాత్తు గర్భగుడిలో ఉండే దేవుళ్లే గుడి బయటకు వస్తారు. ఆ సమయంలో వాళ్లని ఏ మతం వాళ్లయినా చూడవచ్చు. ఈ జగన్నాథుని రథయాత్ర కోసం ప్రతిసారి కొత్త రథాలను తయారుచేస్తారు. వీటి తయారీని అక్షయతృతీయ రోజున మొదలుపెడతారు. జగన్నాథుడి కోసం చేసే రథాన్ని గరుడధ్వజం అనీ బలభద్రుని కోసం తయారుచేసే రథాన్ని తాళధ్వజం అనీ సుభద్ర కోసం తయారుచేసే రథాన్ని దేవదాలన అనీ పిలుస్తారు. ఈ రథాలని తయారుచేసేందుకు కొన్ని లెక్కలు ఉంటాయి. ఏ రథం ఎన్ని అడుగులు ఉండాలి. దానికి ఎన్ని చక్రాలు ఉండాలి. ఆ చక్రాలు ఎంత ఎత్తు ఉండాలిలాంటి లెక్కల్ని తూచాతప్పకుండా పాటించాలి. రథాన్ని తయారుచేసేందుకు ఎన్ని చెక్కముక్కలు వాడాలో కూడా లెక్క ఉంటుంది. ఈ లోకంలో ఎంతోమంది రాజులు ఉండవచ్చు. కానీ పూరీకి నాయకుడు మాత్రం జగన్నాథుడే. అందుకు గుర్తుగా పూరీ రాజు, జగన్నాథుని రథయాత్ర మొదలయ్యే ముందు ఆ రథం ముందర బంగారు చీపురతో ఊడుస్తాడు. మామూలు రథయాత్రలు ఊరంతా తిరిగి చివరికి గుడికే చేరుకుంటాయి. కానీ జగన్నాథ రథయాత్ర అలా కాదు. జగన్నాథుడికి గుండిచా అనే పిన్నిగారు ఉన్నారు. ఆవిడ ఉండే గుడి పూరీ ఆలయానికి ఓ రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జగన్నాథుడు ఓ తొమ్మిదిరోజుల పాటు ఆ ఆలయంలో ఉంటాడు. తిరిగి ఆషాఢమాసంలోని పదోరోజున పూరీ గుడికి చేరుకుంటాడు. మన దగ్గర రాములవారి కళ్యాణం రోజు తప్పకుండా వర్షం పడుతుందనే నమ్మకం ఉంది. అలాగే జగన్నాథ రథయాత్రలో కూడా ప్రతిసారీ వర్షం పడటం ఓ విశేషం. జగన్నాథుడికి తన గుడిని వదిలి వెళ్లడం ఇష్టం ఉండదేమో! అందుకే ఎవరు ఎంత ప్రయత్నించినా కూడా రథం కదలదు. కొన్ని గంటలపాటు కొన్ని వేలమంది కలిసి



లాగితే కానీ రథం కదలడం మొదలవ్వదు. జగన్నాథుడు గుండిచా ఆలయం నుంచి తిరిగివచ్చే యాత్రని 'బహుద యాత్ర' అంటారు. ఆ యాత్రలో భాగంగా రథాలన్నీ 'మౌసీ మా' అనే గుడి దగ్గర ఆగి అక్కడ తమకి ఇష్టమైన ఓ ప్రసాదాన్ని స్వీకరించి బయల్దేరతాయి. జగన్నాథుడు తన గుడికి తిరిగి వచ్చిన తర్వాత 'సునా బేషా' అనే ఉత్సవం జరుగుతుంది. అంటే దేవుడి విగ్రహాలను బంగారు ఆభరణాలతో ముంచెత్తుతురన్నమాట! దీనికోసం దాదాపు 208 కిలోల బరువున్న నగలను ఉపయోగిస్తారు. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ యాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఏటా ఆషాడ శుద్ధ తదియ రోజున జరిగే ఈ రథయాత్రను వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచీ భక్తులు తరలివస్తుంటారు

# జూరాల ప్రాజెక్టును సందర్శించిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మంత్రి వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు. అనంతరం మంత్రివర్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పదేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులకు మెయింటనెన్స్ చేయకుండా రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమిషన్లకు కక్కుర్తి పడి నిర్మించడం వల్ల కొన్ని పిల్లర్లు కృంగిపోయాయని అన్నారు. జూరాల డ్యామ్ కు అనుసంధానంగా నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి గారి తరఫున 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తూన్నామని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి, ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో పూడికతీత పనులు కూడా చేపట్టలేదు కావున జూరాల ప్రాజెక్టు పూడికతీత పనులు వెంటనే చేపడుతూ 300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని



అన్నారు. అదేవిధంగా మక్తల్ నియోజకవర్గంలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్లు ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులన్నీటిని యుద్ధ యుద్ధప్రాతపదికన పూర్తి చేస్తామని అన్నారు.

# కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు వెలుగు చూశాయి....







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 28నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర గ్రామంలోని కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు వెలుగు చూశాయి. ముగ్గురు డాక్టర్లు పారామెడికల్ సిబ్బందితో నమోదు అయిన ఈ హాస్పిటల్ పేరుతోనే అదే డాక్టర్లు మరియు సిబ్బంది వివరాలను వాడుతూ నాగారం ప్రాంతంలో రెండు క్లినిక్స్ కీసరలో మరో పోలీ క్లినిక్ కూడా నడుపుతున్నట్టు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా. సి ఉమా గౌరీ కేసరి హాస్పిటల్ను తనిఖీ చేయగా, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనేక నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయి. దీనిపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. డా. సి ఉమా గౌరీ మాట్లాడుతూ – "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీసీపీఎన్ డీ టీ యాక్ట్ లేదా ఎమ్ టీ పీ యాక్ట్ ఉల్లంఘిస్తూ నడుపబడుతున్న హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్ మరియు డయగ్నొస్టిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" తెలిపారు.

# గాంధీ కుటుంబం తెలంగాణ నిరుద్యోగ యువతను దారుణంగా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 28**

టి ఆర్ ఎ ఎస్ ఎస్ సి ఓ. ఎన్ పి డి సి ఎల్ ఎస్ పి డి సి ఎల్ అక్టోబర్ 2024న నోటిఫికేషన్ ఇస్తమ్మన్నారు.. కానీ 2025 కూడా పోతుంది ఇంకా నోటిఫికేషన్ రాలేదు గెజిటెడ్ కేటగిరీ ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో అక్టోబర్ 2024న నోటిఫికేషన్ ఇస్తామన్నారు ఇంతవరకు ఈ నోటిఫికేషన్ కూడా రాలేదు గ్రూప్ 1 ప్రిలిమినరీలో అక్టోబర్ 2024లో ఫారెస్ట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామన్నారు అదీ ఇవ్వలేదు గెజిటెడ్ స్కేల్ ఆఫీసర్లకు జనవరి 2025లో నోటిఫికేషన్ ఇస్తామన్నారు అదీ రాలేదు ఫిబ్రవరి 2025లో మెగా డి ఎస్ సి నోటిఫికేషన్ ఇస్తున్నామని చెప్పారు ఇంతవరకు ఇవ్వలేదు అదే విధంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ కోసం ఫిబ్రవరి 25న నోటిఫికేషన్ ఇస్తామన్నారు ఇది కూడా రాలేదు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏప్రిల్లో నోటిఫికేషన్ ఇస్తామన్నారు అది కూడా రాలేదు ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్, దగా క్యాలెండర్ జాబ్ నోటిఫికెషన్స్ వేస్తామని చెప్పి సంవత్సరమైనా




ఒక్క జాబ్ వెయ్యలేదు జాబ్ నోటిఫికెషన్స్ వేస్తామని అసెంబ్లీలో పెట్టి కూడా మాట తప్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

# శభాష్ విశ్వామిత్ర.. అభినందించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్.. వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో మొక్కలు నాటుతున్న విశ్వా

## వృక్షజాతి లక్షల గింజలను ఫారెస్ట్ అధికారులకు అందజేసిన విశ్వా మిత్ర చౌహాన్






**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పర్యావరణ పరిరక్షణ కొరకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ కు ఈనెల 9వ తేది నాడు భద్రాద్రి కొత్తగూడెం డి ఎఫ్ ఓ క్రిష్ణ గౌడ్ ఐ.ఎఫ్.ఎస్ కు అడవుల నుండి సేకరించిన వివిధ రకాల వృక్ష జాతికి సంబందించిన లక్షలాది గింజలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అందజేసినందుకు గాను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ముందుగా వనవిహార్ లో ఫారెస్ట్ అధికారుల సమావేశపు కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తో అదేవిధంగా జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మామిడి మొక్కలు నాటారు ఈసందర్భంగా కలెక్టర్, డి ఎఫ్ ఓ ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలు నాటిన వారిలో భద్రాచలం ఐ టి డి ఏ పీ ఓ రాహుల్ గారు ట్రైనీ ఐఏఎస్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు

# తల్లి మృతదేహం ముందు ఆస్తికోసం పోరు



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 28**

తెలంగాణలో అమానవీయ ఘటన హృదయాన్ని ద్రవింపజేస్తుంది. వరంగల్ లోని ఇంతేజార్గంజ్ పిఎస్ పరిధిలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన ఇద్దరు సోదరులు తమ తల్లి మృతదేహాన్ని ఇంటి ముందు ఉంచే తీరులో, ఆస్తి విషయంలో పరస్పరం వాదనకు దిగారు. మృతదేహం ఇంట్లో ఉండగానే ఆస్తి పంచుకోవాలని పట్టుబట్టి చివరకు పి ఎస్. కు వెళ్లి బాండ్ పేపర్పై ఒప్పందం చేసుకున్నారు. తల్లి చనిపోయిన కొద్దిసేపటికే ఇలా వ్యవహరించడం స్థానికులను, చూసిన వారందరిని కలిచివేసింది.

# జూలై 1న తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28**

ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికకు రేపు నోటిఫికేషన్ జూలై మొదటివారంలోనే 10 రాష్ట్రాల అధ్యక్షుల ఎంపిక –బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ కొత్త సారథి నేతృత్వంలో స్థానిక ఎన్నికలకు వెళ్తాం విజయబావుటా ఎగురవేస్తాం–ఎంపీ లక్ష్మణ్ తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే.. సామర్థ్యం ఉన్న నేతకే పగ్గాలు–ఎంపీ లక్ష్మణ్.

# నూతన జాతీయ విద్యావిధానానికి ప్రత్యామ్నాయంగా ప్రజానుకూల విధానం

పాలస్తీనా సాలిడారిటీ నగర్ (కోజికోడ్) : నూతన జాతీయ విద్యా విధానం (2020)కు ప్రత్యామ్నాయంగా దేశంలో ప్రజానుకూల విధానం ఉద్భవించాలని ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభ తీర్మానం ద్వారా డిమాండ్ చేసింది. సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ అవగాహనతో కూడిన ప్రత్యామ్నాయ విద్యా విధానం దేశంలో అమలులో ఉండాలని స్పష్టం చేసింది. కేరళలోని కోజికోడ్‌లో (పాలస్తీనా సాలిడారిటీ నగర్) నాలుగు రోజులపాటు జరిగే ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ రెండో రోజు శనివారం కొనసాగింది.

# స్వేచ్ఛ ఇకలేదా



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

జర్నలిజంలో ఎంతో మంచి యాంకర్ గా పేరు తెచ్చుకున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం .. తెలంగాణా ఉద్యమంలో పోరాడిన జర్నలిస్ట్ ఆమె .. పీడిత జనం స్వేచ్ఛ కోసం తన అక్షరాయుధంతో యుద్ధం చేసిన ధీర వనిత ప్రముఖ ఛానెల్లో పని చేస్తున్నపుడు ఆ ఛానెల్ ని తెలంగాణలో నిలిపివేస్తే ..ఏకంగా ఢిల్లీ వెళ్లి అప్పటి సీఎం ఇంటిముందు ధర్నా చేసిన గొప్ప జర్నలిస్ట్ .. కానీ ఒక నీచుడి వేధింపుల కారణంగా .. ఆమె ఆ ఛానెల్ లో మంచి పొజిషన్ ని వదులుకుని బయటకు రావాల్సి వచ్చింది .. తన కెరీర్ ని ఆ దుర్మార్గుడు నాశనం చేసాడని ఎన్నోసార్లు బాధపడింది ..ఆ తర్వాత తన కెరీర్ కోసం ఎంతో పోరాటం చేసింది .. ప్రస్తుతం టీన్యూస్ లో ఎంతో మంచి పొజిషన్ కు చేరుకుంది ఎప్పుడూ చిన్నారి పాపభవిష్యత్తు కోసం ఆలోచించే స్వేచ్ఛ ఇప్పుడు ఆ పాపని తల్లి లేకుండా చేసి ఎందుకు వెళ్ళిపోయిందో అర్థం కావడం లేదు .. జర్నలిజాన్ని ప్రాణంగా భావించే స్వేచ్ఛ .. ఇక లేదంటే నమ్మలేకపోతున్నాను .. ఇది నిజం కాదు అబద్ధం అయితే బావుండు అని కోరుకుంటున్నాను .. అందరికీ ధైర్యం చెప్పే నువ్వు ప్రాణం తీసుకున్నావంటే నమ్మబుద్ధి కావడం లేదు ఏదో బలమైన కారణమే ఉంది నీ మరణం వెనుక . స్వేచ్ఛకు జోహార్లు ..స్వేచ్ఛకు కన్నీటి నివాళి .. విప్లవ జర్నలిస్టుకి వీడ్కోలు

# 3 నెలల రేషన్‌మరో రెండు రోజులే గడువు కొత్త రేషన్‌కార్డుదారులకు నిరాశ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

హైదరాబాద్రాష్ట్రంలో 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 92.18 శాతం మందికి రేషన్ సరఫరా పూర్తయింది. 5.27 లక్షల టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేసినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్‌దారులకు డీలర్లు బియ్యం ఇస్తారు. వర్షాకాలం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు జూన్‌తో పాటు జులై, ఆగస్టు రేషన్‌ను కూడా ఈ నెలలోనే ఇస్తున్నారు. 3 నెలల రేషన్ పంపిణీ గడువు ఈ నెల 30తో ముగియనుంది. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు తీసుకోని వారు ఉంటే ఎల్లుండి వరకు రేషన్ షాపులకు వెళ్లి తీసుకోవచ్చు. 30వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచాలని పౌరసరఫరాల శాఖ ఆదేశించింది. అటు విడతల వారీగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. పాత కార్డుల్లోనూ కుటుంబ సభ్యుల పేర్లను చేరుస్తోంది. ఈ క్రమంలోనే జూన్‌లో కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన వారు.. రేషన్‌షాపులకు వెళ్లగా అక్కడ వారికి నిరాశే ఎదురవుతోంది. కొత్తగా కార్డులు మంజూరైన వారికి సెప్టెంబర్ నెలలోనే బియ్యం వస్తాయని రేషన్ డీలర్లు చెబుతుండటంతో వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు.

# ఏసీబీ వలన చెక్కిన రెవెన్యూ ఆర్ ఐ లంచం తీసుకుంట



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 28

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీసులో ఏసీబీ వలలో చిక్కిన ఆర్ ఐ మరియు ముగ్గురు మున్సిపల్ సిబ్బంది 5000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# వరంగల్‌లో దారుణం



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 28 తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకుందని మహిళను వివస్త్రను చేసి, ప్రైవేట్ పార్ట్స్‌లో జీడి పోసి హింసించిన భార్య, ఆమె కుటుంబసభ్యులు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన గంగా అనే యువతికి, ములుగు మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన రాజు అనే యువకుడికి ఇచ్చి పదేళ్ల క్రితం పెళ్లి చేశారు రాజు సమీప బంధువైన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకొని, పది రోజుల క్రితం ఆమెతో కలిసి ఊరు విడిచి వెళ్లిపోయాడు.. దీంతో సొంతింటికి వెళ్లిన గంగా జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పింది వారు ఆ ఇద్దరినీ వెతికి పట్టుకొని ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకువచ్చి విచక్షణారహితంగా దాడి చేసి, ఇద్దరికీ గుండు గీయించారు. ఆ మహిళను ఓ మంచానికి కట్టేసి వివస్త్రను చేసి జననాంగంపై జీడీ పోశారు తప్పు చేశాను క్షమించండని వేడుకున్నా, జననాంగంలో నుంచి తీవ్ర రక్తస్రావమవుతున్నా వివాహితను వదలలేదు.. ఆ తరువాత ఆ ఇద్దరి ఆచూకీ తెలియలేదు సుమోటోగా కేసు నమోదు చేసి.. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్న పోలీసులు


# జేఈఈ పరీక్షలో క్వాలిఫై కాలేదని మెట్రో స్టేషన్‌పై నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

మీర్ పేట – జేఈఈ పరీక్షలో క్వాలిఫై కాకపోవడంతో కొన్ని రోజులుగా డిప్రెషన్‌లో ఉన్న విద్యార్థి హర్షిత్(17) నిన్న కోచింగ్‌కు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్ళి.. సాయంత్రం డిప్రెషన్‌లో ఉన్నా, తట్టుకోలేకపోతున్నా అని తల్లికి ఫోన్ చేసిన హర్షిత్ అనంతరం విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్‌పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న హర్షిత్

# పలువురు ఐఏఎస్ లకు అదనపు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రభుత్వం.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IAS – FAC arrangements – Orders - Issued.

GENERAL ADMINISTRATION (SPL-A) DEPARTMENT

G.O.Rt.No.851 Dated:28.06.2025.

*******

**ORDER:**

The following FAC arrangements of IAS Officers are ordered, in the exigency of administration:-

1. Sri K.Shashanka, IAS(2013), Commissioner, Future City Development Authority (FCDA) is placed in FAC for the post of VC & MD, TGIIC duly relieving Dr. E.Vishnu Vardhan Reddy, IFS(2008) from FAC of the said post.

2. Smt. Valluru Kranthi, IAS (2016), MD, Telangana Tourism Development Corporation Ltd. is placed in FAC for the post of Director, Mines & Geology, duly relieving Sri K.Shashanka, IAS (2013) from the said FAC post.

3. Smt. P.Katyayani Devi, IAS (2017), Addl. CEO, SERP is placed in FAC for the post of Joint Managing Director, State Finance Corporation.

4. Sri P.Mahender, PD, MEPMA, Khammam is transferred and posted as Administrative Officer, O/o. Future City Development Authority, Ranga Reddy District.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA )

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

TGIICEగా కే.శశాంకకు అదనపు బాధ్యతలు మైండ్ సెండ్ జియాలజీ డైరెక్టర్ గా వల్లూరి క్రాంతి కు అదనపు బాధ్యతలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గా కాత్యాయనీ దేవికి అదనపు బాధ్యతలుఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ రంగారెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మహేందర్ రెడ్డి నియామకం

# పూట గడవక దీన స్థితిలో ఉన్నా సినీనటి పాకీజా




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 28

తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పూట గడవక భిక్షాటన చేసే పరిస్థితుల్లో ఉన్నానని నటి పాకీజా (వాసుగి) తెలిపారు. ఉన్న డబ్బును అమ్మ క్యాన్సర్ చికిత్స కోసం ఖర్చు చేశానని వాపోయారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను కలిసేందుకు ఆమె గుంటూరు వచ్చారు. 'నా దుస్థితి గురించి తమిళ ఇండస్ట్రీ పట్టించుకోలేదు. గతంలో చిరంజీవి, నాగబాబు ఆదుకున్నారు. చంద్రబాబు, పవన్ కల్పించుకుని నాకు పెన్షన్ ఇవ్వాలి' అని ఆమె కోరారు.

# పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా

## పీవీ నరసింహారావు జాతి నిర్మాణంలో శిఖరసమానుడు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

ఆర్థిక, రాజకీయ, దౌత్య, సామాజిక, బహుభాషా విద్యావేత్తబీ దార్శనికుడు, కార్యదక్షుడు, రాజనీతిజ్ఞుడు, తత్త్వశాస్త్రజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అపర చాణక్యుడుబీ ఆర్థిక సంస్కరణల రూపకర్తగా స్వపక్షం నుంచి, ప్రతిపక్షాల నుంచి, ఖండాంతర ఆర్థిక నిపుణుల నుంచి మన్ననలనందుకున్న వ్యక్తి మాజీ ప్రధానమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు.

ఆయన విద్యా సామర్థ్యం, పరిపక్వతయుత సేవలకు గుర్తింపుగా, గత సంవత్సరం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేసింది కేంద్ర ప్రభుత్వం.

ఎన్నికల్లో పోటీ చేయనని, లోక్‌సభ టిక్కెట్టు కూడా వద్దని, మూటా ముల్లె సర్దుకుని సొంత రాష్ట్రానికి పయనమయిన వ్యక్తి. అప్పట్లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, తప్పనిసరి పరిస్థితుల్లో క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. అనూహ్య రీతిలో ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించి, 1991 నుంచి 1996 దాకా అయిదేళ్లూ కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలపడం భారత రాజకీయాలలో కీలక మలుపు. నెహ్రూ–గాంధీ కుటుంబేతరుడుగా, తొలి దాక్షిణాత్యుడిగా, తెలుగువాడిగా, ప్రధాని పీఠాన్ని అందుకుని, ఆ పదవిలో అయిదేళ్లు కొనసాగటం భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటికి 70 సంవత్సరాల వయసున్న పీవీ తన రాజకీయ ప్రస్థానంలో హిమాలయాలంత ఎత్తెదిగారు. ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించిన తెలంగాణ బిడ్డ. పీవీ... స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వామీ రామానందతీర్థ శిష్యుడిగా నిజాం వ్యతిరేక పోరాటంలో కూడా అగ్రభాగాన ఉన్నారు.

1971 సెప్టెంబర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టిన పీవీ అహర్నిశలూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేశారు. అభివృద్ధికర, ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చారు. 1972 సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల ఎంపికలో యువకులకు, బలహీనవర్గాల వారికి ప్రాధాన్యం ఇచ్చారు. అత్యధిక మెజార్టీ సీట్లను గెల్చుకుని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. చరిత్రాత్మక భూసంస్కరణల బిల్లుకు ఆయన హయాంలోనే శాసనసభ ఆమోదం తెలిపింది. ఆర్థిక అసమానతలు తొలగించడానికి, ఉత్పత్తి పెరుగుదలకు ఉద్దేశించిన ఓ సామాజిక సంస్కరణగా దానిని ఆయన అభివర్ణించారు. ఈ చర్య గిట్టని సొంత పార్టీకి చెందిన ప్రగతిశీల వ్యతిరేక ముఠా ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసే స్థితికి తీసుకొచ్చింది.

పీవీ జాతీయ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆ పదవిలో జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానాన్ని, దౌత్యనీతిని, దశదిశలా ప్రచారం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పీవీ చేసిన ఉపన్యాసం పాత రోజులనాటి కృష్ణమీనన్ ఉపన్యాసాన్ని మరిపించింది. కొంతకాలం హోం శాఖను నిర్వహించారు. 1983 అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో స్పానిష్ భాషలో మాట్లాడి క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రోను అబ్బురపరచారు.

పంజాబ్ తీవ్రవాదాన్ని విజయవంతంగా అణచివేయడం, ప్రముఖులను కశ్మీరు తీవ్రవాదులు అపహరించినపుడు వారి డిమాండ్లకు లొంగకుండా ఆ ప్రముఖులను విడిపించిన ఘనత కూడా పీవీదే. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో రక్షణశాఖ మంత్రిగా, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. నూతన విద్యావిధానాన్ని రూపొందించారు. ఆయన హయాంలోనే జాతీయ శిక్షణ విధానాన్ని కూడా రూపొందించారు. అయిదారు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో, శతాబ్దాల అనుభవాన్ని సంపాదించి పలువురికి పంచిపెట్టిన మేధావి. కాకలు తీరిన కాంగ్రెస్ యోధుడు, ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా చిరునవ్వు వీడని ధీశాలి. ఆలోచనల్లో, అమల్లో విజ్ఞాన సర్వస్వం.

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, కవిసామ్రాట్ స్వర్గీయ విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'వేయిపడగలు' తెలుగు పుస్తకాన్ని హిందీలోకి 'సహస్రఫణ్'గా అనువదించారు పీవీ. అది ఆయన తెలుగు, హిందీ భాషల ప్రావీణ్యానికి నిదర్శనం. క్షణమైనా తీరికలేని రాజకీయ కార్యకలాపాలు ఉన్నా, అన్ని భాషలలోని ప్రముఖ రచయితలతో పీవీ క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగించారు. 17 భాషలలో నిష్ణాతుడు కావడంతో పాటు ఆర్థికశాస్త్రం, చట్టం, చరిత్ర, రాజకీయాలు, కళలలో కూడా ఆయనకు ప్రావీణ్యం ఉంది. తెలంగాణ సాయుధపోరాటం ఇతివృత్తం ఆధారంగా పీవీ రాసిన గొల్ల రామవ్వ కథలో... ఒక గొప్ప సాయుధ పోరాటవీరుడిని రామవ్వ ఏ విధంగా కాపాడిందో అద్భుతంగా వర్ణించారు పీవీ.

నవభారత నిర్మాతల్లో మొట్టమొదటి 'కంట్రీ ప్లానింగ్'కు శ్రీకారం చుట్టి అమలుచేసిన వ్యక్తి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అయితే, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పీవీ నరసింహారావు 'గ్లోబల్ ఇండియా' సృష్టించిన వ్యక్తి. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థికవేత్తల, దౌత్య సంబంధాల మహోద్దండ నాయకుల సరసన, పీవీ పేరు సువర్ణాక్షరాలతో లిఖించడం ఖాయం. పీవీ నిరంతర సంస్కరణశీలి. ఏ రంగంలో అయినా సంస్కరణలు తేవడమే ఆయన చేసిన పని. భారత రాజకీయ చరిత్రలో అజరామర నేత. అందుకే పీవీని స్మరించుకోవటం సదా మన కర్తవ్యం. ఆ మహనీయుడికి నివాళి.

# భద్రాచలంలో మెడికల్ కాలేజీ స్థాపనకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్..!

## కేంద్ర రాష్ట్రాలకు పిట్టా శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు..!





భద్రాచలం ప్రతినిధి వివాస్ న్యూస్ జూన్ 28:

భద్రాచలం ప్రజలకు మెడికల్ విద్యలో వెలుగు చిమ్మే శుభవార్త. ఐదు పీజీ వైద్య కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం పట్ల భద్రాచలం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది, భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహలకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం అనేకసార్లు మెడికల్ కాలేజీ స్థాపనకు సంబంధించి వినతిపత్రాలు ప్రధాన నేతలకు సమర్పించానని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాచలం వంటి ఆదివాసీ మేజర్ కేంద్రానికి మెడికల్ కళాశాల అనేది అవసరమే కాదు ఆవశ్యకత. కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా స్పందించడాన్ని ప్రజలు గౌరవంగా గుర్తించాలి అన్నారు.

# గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ నేత ఘనవిజయం

సూరత్ : నివాస్ న్యూస్ ప్రతినిధి గుజరాత్‌లోని సబరకాంత జిల్లాలోని ప్రాంటిజ్ తాలుకాలో వద్‌వాసా గ్రామ సర్పంచ్‌గా 25 ఏళ్ల ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది సత్యేషా లెవా గెలుపొందారు. పార్టీ చిహ్నాలపై గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనప్పటికీ తాను కమ్యూనిస్టు సిద్ధాంత భావజాలాన్ని అనుసరిస్తానని సత్యేషా చెప్పారు. గుజరాత్‌లో సిపిఎం ఆఫీసు బేరర్‌గా కూడా వున్నారు. గుజరాత్‌లోని దాదాపు 3,894 గ్రామ పంచాయితీలకు జరిగిన ఎన్నికల్లో ఈ నెల 26న ఓట్ల లెక్కింపు జరిగింది. ఎస్‌సి మహిళకు రిజర్వ్ చేసిన ఈ సీటు నుంచి పోటీ చేసిన సత్యేషాకు మొత్తంగా 596 ఓట్లు లభించాయి. ఆమె ప్రత్యర్థులు సవిత, పుష్పలకు వరుసగా 492, 236ఓట్లు లభించాయి. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సత్యేషా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి. వృత్తిరీత్యా న్యాయవాది. అహ్మదాబాద్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. అనేక ప్రజా సమస్యల పరిష్కారాలపై ఆమె దీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. సిపిఎం సబరకాంత జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలైన ఆమె పార్టీ రాష్ట్ర కమిటీకి శాశ్వత ఆహ్వానితురాలు. వద్‌వాసా గ్రామ సర్పంచ్



ఎన్నిక 2020 నుండి జరగలేదు. స్థానిక సంస్థలకు ఒబిసి రిజర్వేషన్ నిర్ధారించే విషయం పెండింగ్‌లో వుండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దాంతో 2020 నుండి గ్రామ వ్యవహారాలను అడ్మినిస్ట్రేటర్ చూస్తున్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం : సత్యేషా

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో సత్యేషా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యమని చెప్పారు. గ్రామంలో రోడ్లు వేయడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం చాలాకాలం నుండి జరగలేదని, అది వెంటనే చేపట్టడమే తన తక్షణ ప్రాధాన్యత అని తెలిపారు.

# కార్యాలయాలపై దాడులు దారుణం ప్రజాస్వామ్యం పై దాడిగా ఖండన పిట్టా శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 28

మహా న్యూస్ ఛానల్ కార్యాలయం మొక్క దాడిని తీవ్రంగా ఖండిస్తూ సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి మీడియా సంస్థల కార్యాలయ పై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం విధ్వంసం. సృష్టించిన దారుణమని ఇది పత్రిక స్వేచ్ఛపై దాడి అని శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# బిజెపికి తొత్తులుగా పాలక, ప్రతిపక్ష పార్టీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

కాకినాడ : దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హెూదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బడ్జెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 2న వంశధార నీరు విడుదల



నివాస్ న్యూస్ ప్రతినిధి

కోటబమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) : వంశధార కుడి, ఎడమ కాలువ ఆయకట్టు నుంచి సాగునీటిని జూలై రెండో తేదీన విడుదల చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముందుగా రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలు పెంచి శివారు ప్రాంతాలకు సైతం నీరందించాలని ఆదేశించారు. మండలంలోని నిమ్మాడలో క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువల ద్వారా నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే, తక్షణమే తొలగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యటించి రైతులకు అవసరైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. గొట్టాబ్యారేజీలో ఇప్పటివరకు 1400 క్యూసెక్కుల నీటిని నిల్వ చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు మంత్రికి వివరించారు. అవసరమున్న ప్రాంతాల్లో తాత్కాలిక సిబ్బందిని నియమించుకుని కాలువల్లో ప్రవహిస్తున్న నీరు వృథా కాకుండా పర్యవేక్షణ చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి సూచించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు స్వర్ణకుమార్, శేఖర్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్లన్నారు.

కీర్తి చక్ర పురస్కార అవార్డు గ్రహీతకు అభినందనలు

విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన నగిరిపెంటకు చెందిన ఆర్మీ మేజర్ మల్ల రామ్‌గోపాల్ నాయుడును మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. కీర్తి చక్ర పురస్కారం తీసుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు. ఇటీవల ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన టెక్కలికి చెందిన వర్ధమాన ఆటగాడు త్రిపురాన విజయను మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో విజయ తల్లిదండ్రులు కృష్ణంరాజు, లావణ్య, వినయ తదితరులున్నారు.

# యర్రగొండపాలెంలో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

యర్రగొండపాలెం : ప్రజలకు అత్యవసరంగా అవసరమయ్యే నిత్యావసర వస్తువుల సరఫరాలో నాణ్యత, పారదర్శకత ఉండాలన్న దృక్పథంతో యర్రగొండపాలెం తహశీల్దార్ డీ మంజునాథరెడ్డి శనివారం పట్టణంలోని వివిధ ముఖ్యమైన సేవా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయన పెట్రోల్ బంకులు, ఎల్‌పిజీ గ్యాస్ గోడౌన్లు, మినరల్ వాటర్ ప్లాంట్లు, రేషన్ షాప్‌లు వంటి ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్రాథమిక సేవల సంస్థలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలకు వెళ్లి అక్కడి నిర్వహణ, రికార్డుల ప్రామాణికత, కొలతల సరితూగుదల, ధరల నియంత్రణ, భద్రత ప్రమాణాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విధిగా సేవలందిస్తున్నారా? అధిక ధరలకు సరుకులు విక్రయిస్తున్నారా? నాణ్యత విషయంలో మోసపూరిత ప్రవర్తనేదైనా ఉందా? వంటి అంశాలపై విచారణ చేశారు. ఈ తనిఖీల సమయంలో సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ప్రజలకు మంచి సేవలే లక్ష్యంగా ఉండాలని, ఎటువంటి అక్రమాలకు చోటు ఉండకూడదని తహశీల్దార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రేషన్ షాపుల్లో బియ్యం తూకాల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గ్యాస్ గోడౌన్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలన్న విషయాన్ని ఆయన సిబ్బందికి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చేందుకు నిజాయితీగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వాటి అమలు పరిస్థితులపై నిరంతరంగా నిఘా పెట్టినట్లు వివరించారు. ఇదే దృష్టితో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కొన్ని చోట్ల నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు సివిల్ సప్లై డిటి చంద్రశేఖర్, వీఆర్ఓ దానం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సంతనూతలపాడు: సంతనూతలపాడులోని రేషన్ షాపులను, శ్రీ అయ్యప్ప ఇండేన్ గ్యాస్ గూడెంను, పెట్రోల్ బంకులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ ఆర్‌విఎస్ కృష్ణమోహన్, సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి బృందం శనివారం తనిఖీ చేశారు. సంతనూతలపాడులోని రేషన్ షాపులు 7,4లకు సంబంధించి రేషన్ డీలర్లు ఎన్ మాధవీలత, బొడ్డు నాగార్జున దుకాణాలను మొదట ఈ బృందం తనిఖీలు చేశారు. తరువాత స్థానిక పెట్రోల్ బంకులు, గ్యాస్ గూడెంలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు కొలతలు నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నీ సక్రమంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

# పోలీసుల దాడిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

తెనాలి రూరల్ : మానవ హక్కుల పరిరక్షణ కోసం దళిత, ప్రజా సంఘాలు శనివారం నిర్వహించిన సదస్సు విజయవంతమైంది. ఏప్రిల్ 24న ఓ కానిస్టేబుల్ పై దాడి చేశారంటూ నలుగురు యువకులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిపై విచక్షణారహితంగా దాడి చేయటాన్ని నిరసిస్తూ శనివారం రాత్రి తెనాలిలో సదస్సు నిర్వహించగా సిపిఎం, సిపిఐ, బీఎస్పీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, విసికె, ఆర్పీఐ పార్టీలతోపాటు కెవిపిఎస్, కెఎన్‌పిఎస్, సిఐటియు తదితర ప్రజా సంఘాలు హాజరయ్యాయి. ప్రముఖ న్యాయవాది పిల్లి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రసంగించారు. తెనాలి ఘటనలో ఎలాంటి కేసులు లేని అమాయకులను పోలీసులు దారుణంగా హింసించారన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన విజయ మాల్యా, లలిత్ మోడీ దేశభక్తులా అని ప్రశ్నించారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను సిపిఎం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఈ కేసులో పోలీసులు అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. తెనాలితో పాటు అన్ని నియోజకవర్గాల్లో దళితులపై ఇవే తరహా దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# "జనం ప్రాణాలతో పార్టీ సభలు..!

## 'క్రౌడ్ కంట్రోల్ బిల్లు' తక్షణం అమలు ...!

## చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



నివాస్ న్యూస్ – హైదరాబాద్ ప్రతినిధి జూన్ 28:

"నరునెవ్వగ పోయిన నాయిన నారెవరూ..."

వేమన పదం నేటి మానవత్వానికి అద్దంగా మారుతోంది.

ఒకప్పుడు ఉత్సాహాన్ని పంచే సభలు... నేడు ప్రాణాలను బలి తీసుకుంటున్న వేదికలుగా మారిపోతున్నాయి.

సినిమా ప్రమోషన్లు, రాజకీయ ర్యాలీలు, షాపింగ్ మాల్ ఓపెనింగ్‌లు, మత సభలు – ఇవన్నీ గ్లామర్, వ్యాపార వ్యామోహం పేరుతో మృత్యుప్రదంగా మారుతున్నాయి.

వేదికలు... జనసంద్రాలు... కానీ భద్రత లేదు!

నియంత్రణ లేదు! బాధ్యత లేని నాయకత్వమే ఉంది!

పబ్లిసిటీకి బలి అవుతున్న ప్రాణాలు –

తాజా ఉదాహరణలు:

హైదరాబాద్ సంధ్య థియేటర్ – అల్లు అర్జున్ వేడుకలో మహిళ మూర్ఛ

ఏపీ సీఎం జగన్ సభ – తొక్కిసలాటలో ఒక వ్యక్తి మృతి

షాపింగ్ మాల్స్ – "ఒక రూపాయి ఆఫర్" ప్రకటనతో మహిళలు స్పృహ తప్పిన ఘటనలు

ఇలాంటి ప్రమాదాలకు మూలకారణాలేంటి?

అనుమతుల్లేని సభలు

నియంత్రణ లేని బహిరంగ ప్రదేశాల్లో జనసందోహాలు

తగిన పోలీస్ బందోబస్తు లేకపోవడం

గ్లామర్, ప్రచారం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం

నిర్వాహకుల బాధ్యతారహిత ధోరణి

చుంచు కుమార్ హితవు – ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వండి!

"ఒక ప్రాణం విలువ వందల్లో లెక్కించలేం.

కర్ణాటక తీసుకొచ్చిన 'క్రౌడ్ కంట్రోల్ బిల్లు' తరహాలో తెలుగు రాష్ట్రాల్లోనూ తక్షణమే అమలు చేయాలి.

ఇది రాజకీయ బిల్లు కాదు – ప్రాణరక్షణ బిల్లు!

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చొరవ తీసుకోవాలి!"

ఇప్పుడు చేయాల్సినవి – బాధ్యతతో నడిచే మార్గం ఇది:

1సభలకు ముందు భద్రతా ప్రణాళిక తప్పనిసరి

2 బహిరంగ సభలకు జనసంఖ్య పరిమితి

3 అనుమతిలేని సభలకు నేరపూరిత చర్యలు

4 మీడియా, వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రచారాలు ప్రోత్సహించాలి

5 "సేఫ్టీ ఫస్ట్" – నినాదంగా మారాలి, నిబంధనగా నిలవాలి

ప్రశ్నించాల్సిన సమయం ..?!

"ఎంత పేరొచ్చినా – ఇన్ని కోట్లు పూసిన కానీ నిండు ప్రాణాన్ని తీసుకురాలేరు తొక్కిసేటట్లు ప్రాణం కోల్పోతే సభలు ఏర్పాటు చేసి దేనికి అది నిలువెత్తు నిదర్శనంతో జరుగుతున్న జాప్యం!"

పబ్లిసిటీ కోసం ప్రాణాలు బలి కావాలా?

"నరునెవ్వగ పోయిన నాయిన నారెవరూ..." ౧ ఈ వాక్యం రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, సంస్థల నిర్వాహకులు మన్నించాల్సిన మానవ ధర్మం కావాలి.

"బదులు తక్కువ కావచ్చు – బాధ్యత మాత్రం ఎక్కువ కావాలి!"

'క్రౌడ్ కంట్రోల్ బిల్లు' అమలే సమాజాన్ని రక్షించే మొదటి అడుగు.

ప్రజల ప్రాణాలను నిలబెట్టే చట్టాన్ని తక్షణం తీసుకురావాలని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు.

ప్రచారాలకే కాదు... ప్రజల ప్రాణాలను కాపాడే సమయం వచ్చింది

# గాజర్ల రవి యాదిలో..!

## ఎరుపెక్కిన ఎర్ర సింధూరం...!

## విప్లవదారి చూపే వెలిశాలి గ్రామం..!





వెలిశాలి గ్రామం ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 28: ఒక త్యాగానికి నిలువెత్తు నమస్కారం పలికింది వెలిశాలి గ్రామం. విప్లవ మార్గంలో తన ప్రాణాన్ని అర్పించిన గాజర్ల రవన్న సంస్మరణ సభ – ఎరుపెక్కిన గడ్డపై ఎర్ర జెండాలు ఊపిన నిమిషం– విప్లవ గాథలు చెప్తూ మేఘాలు కరకరలాడిన తరుణం.

ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తస్లీమా మహమ్మద్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దొనికల లత, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు పావురాలు బిక్షపతి, రైతు కూలి సంఘం భూపాలపల్లి జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, అరుణోదయ రాష్ట్ర నాయకులు దుగ్గిల సుధాకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సభలో తస్లీమా మహమ్మద్ మాట్లాడుతూ

"ప్రజల కోసం ప్రాణం త్యాగం చేయడం గొప్పకాదు, గగనాన్ని తాకే స్థాయి. రాజకీయ నేతలెందరో అధికారం కోసం పరుగులు తీస్తున్నారు, కానీ ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన రవన్న వంటి వారిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. వాళ్లు బతికే ఉంటారు మన గుండెల్లో!" అని భావోద్వేగంతో అన్నారు.

ఇక ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. !

౧ "ఈ విధంగా ప్రజల తరపున నిలబడి లాఠీ మూటలను భరిస్తూ, గుండెచప్పుడు ప్రజల కోసమే మోగించిన వారిని గుర్తు చేసుకోవడం కేవలం ఓ సంస్మరణ కాదు – అది చైతన్యానికి చిత్తశుద్ధి నింపే దీపవళి. రవన్నలయితే పోతారు, కానీ వారి ఆత్మలు గాలిలా విప్లవ పాఠాలు చదివిస్తాయి," అని అన్నారు.

ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం, ఎర్ర జెండాల మేళంతో త్యాగానికి ఘన నివాళి అర్పించడం గర్వించదగ్గ విషయం. సుదూర గ్రామాల నుంచి వచ్చిన యువత, రైతులు, మహిళలు గాజర్ల రవన్న త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ, "ప్రజల కోసం బతకాలి, అవసరమైతే పోవాలీ" అనే సంకల్పంతో నడుస్తున్న దృశ్యం ప్రతిఒక్కరినీ కదిలించింది.


"జీవితాన్ని గెలవడమంటే పదవుల పైనే కాదు – ప్రజల గుండెల్లో నిలిచే స్థాయికి ఎదగడం!"

"రక్తం చిందించి రచ్చ చేసినది కాదు రవన్న – హక్కుల కోసం ముక్కుసూటిగా నిలబడ్డాడు!"

"పూలే కాదు, బుల్లెట్ల మధ్య పయనించిన వీరుడి పేరు రవన్న!"

"అన్నం కోసం ఆవేదన – ఆవేశంగా రగిలిన పిడుగు!"

# ఆ గ్రామానికి రోడ్డు, పాఠశాల మంజూరు



నివాస్ న్యూస్ ప్రతినిధి

అనంతగిరి (అల్లూరి జిల్లా) : అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని మారుమూల పినకోట పంచాయతీ పరిధి సోలబొంగు గిరి గ్రామానికి చెందిన 12 మంది విద్యార్థులు చదువు కోసం నాటు పడవపై రైవాడ జలాశయం మీదుగా ప్రయాణం చేస్తూ అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తామరబ్బ ఎంపిపి పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారన్న విషయమై ప్రజాశక్తి దినపత్రిక మెయిన్ పేజీలో 'చదువుకోవాలంటే పడవెక్కాల్సిందే' శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గిరిజన సంక్షేమ, విద్యాశాఖ అధికారులు సోలబొంగు గ్రామానికి శనివారం కదిలివెళ్లారు. దేవరాపల్లి మండలం వీరభద్రపేట నుండి సోలబొంగు గ్రామం వరకూ రూ.మూడు కోట్లతో గ్రావెల్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. రోడ్డు పనులను స్థానిక గ్రామ పెద్దలు డిప్పల దేముడు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు, అల్లూరి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ వేణుగోపాల్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.స్వామి నాయుడు మాట్లాడుతూ.. సోలబొంగుకు చెందిన 13 మంది పిల్లలు తామరబ్బ పాఠశాలలో చదువుతుండగా మరో నలుగురు బడి మధ్యలో మానేసినట్లు గుర్తించామన్నారు. ఈ విషయాన్ని అల్లూరి కలెక్టర్‌కు తెలపగా ఒకటి, రెండో తరగతి చదువుతున్న ఎనిమిది మంది కోసం అక్కడే చదువుకోవడానికి వీలుగా ఎన్ఆర్ఎస్‌ఇసి (నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్)ను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారన్నారు. ఈ క్రమంలో ఒక విద్యావలంటీరును తక్షణం నియమించి, ఆ సెంటర్‌ను వారు ప్రారంభించారు మిగిలిన వారిలో 3 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న ఐదుగురు బాల, బాలికలను పినకోట, జీనబాడులోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో చేర్పించడానికి కలెక్టర్ అనుమతినిచ్చారు.

# ధరలు పెంచినా జీతం మాత్రం పెంచలేదు

తాడేపల్లి : నివాస్ న్యూస్ ప్రతినిధి డీజిల్, పెట్రోల్, ఇతర నిత్యావసరాలను మూడేళ్లగా అనేక రెట్లు పెంచిన ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు మాత్రం పెంచలేదని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు విమర్శించారు. తాడేపల్లి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు రూ.18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లు సాధించేవరకు దశల వారి ఆందోళనలు చేపడతామన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. 17 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. పదేళ్ల పనిచేసిన మున్సిపల్ కార్మికులకు రూ.75000 ఇస్తామని, అక్కడి నుండి ప్రతి సంవత్సరం రూ.2000 చొప్పున పెంచుతామని ఇచ్చిన జీవోను అమలు చేయాలని, చనిపోయిన కార్మికుల మట్టి ఖర్చుల మొత్తాన్ని రూ.15 వేల నుండి రూ.20 వేలకు పెంపు, రిటైరైన వారికి రూ.5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంచి ఇస్తామనే వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు



కల్పించాలన్నారు. ఈ సమస్యల న్నిటిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, కార్మిక ప్రతినిధులతో చర్చలు జరపాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఒకటో తేదీన అన్ని పట్టణాల్లో కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసనలు తెలుపుతారని, నాలుగో తేదీన విజయవాడలో భారీ ధర్నా చేస్తామని చెప్పారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# ఈ సారి పొగాకు సాగుచేయొద్దు : ఎమ్మెల్యే

చిలకలూరిపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి కంపెనీలు పొగాకును కొనకుండా చేసిన మోసాన్ని గుర్తించి ఈ సారి రైతులు పొగాకును సాగు చేయొద్దని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై రైతులకు అందించిన వ్యవసాయ డ్రోన్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్ల కోసం రూ.300 కోట్ల వరకు ప్రభుత్వం విడుదల చేసిందని, కేంద్రాలకు పొగాకును తెచ్చే బేళ్లను గ్రేడులుగా వర్గీకరించి రైతులు జాగ్రత్తగా తెస్తే మంచి ధర వస్తుందని చెప్పారు. నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో 99 వేల క్వింటాళ్ల పొగాకు ఉందని,

ఈ మొత్తం పంటను కొనాలని అధికారులకు చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ, నూతన రహదార్ల ఏర్పాటు సందర్భంగా భూములు, భవనాలు కోల్పోయే రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. చీరాల–పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు కూడా గతంలో బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్టే పరిహారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిడిఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కూటమి నేతలు ఎన్.సదాశివరావు, షేక్ కరీముల్లా, జె.మధన్ మోహన్, కె.సాయిబాబు, వీరారెడ్డి,



శ్రీనివాస్‌రెడ్డి, జి.నాగపూర్ణ చంద్రరావు, ఎ.సాంబాబు, ఎ.రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బడిబస్సులు వేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో

విజయనగరం : నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామాల నుంచి పాఠశాలలకు, కాలేజీలకు వస్తున్న విద్యార్థులకు సమయానికి బడి బస్సులు లేక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సులు వెయ్యాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శనివారం వివిధ కాలేజీల నుంచి ర్యాలీగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని రాస్తారోకో, డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు జి.సూరిబాబు, కె.రాజు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాలు నుంచి పాఠశాలలు, కాలేజీల సమయానికి బస్సులు లేకపోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రణస్థలం, పైడిభీమవరం, కోస్టా నుంచి బస్సులు లేక అటునుంచి వచ్చే విద్యార్థులు సకాలంలో రాలేకపోతున్నారని అన్నారు. చింతపల్లి, పూసపాటిరేగ, డెంకాడ వైపు బస్సులు వెయ్యాలని డిమాండ్ చేశారు

# విజయవాడ గడ్డపై బీసీ చైతన్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం

## బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయుడు లక్ష్మణరావు





విజయవాడ : నివాస్ న్యూస్ ప్రతినిధి జాతీయ బీసీ చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు బిజెపి పార్టీ రాజ్యసభ సభ్యులు గౌరవనీయులు ఎంపీ శ్రీ పాక సత్యనారాయణ వారు బీసీ చైతన్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం నకు ముఖ్యఅతిథిగా హాజరై, బీసీలకు రక్షణ చట్టం, చట్టసభలలో 33% రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 52% రిజర్వేషన్లు మహిళలకు ప్రత్యేకించి మహిళా సబ్ కోటా రిజర్వేషన్లు ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. ఎంపీ వారికి పలువురు బీసీ సంఘాల వారు మేధావులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్కరించారు. జాతీయ అధ్యక్షులుగా వీరవెల్లి శ్రీనివాస్ జనగణలో కులగనన జనాభా ప్రాతిపదికన అన్ని బీసీ కులాలకు న్యాయంగా ఏ,బి,సి,డి, ఈ గ్రూపులుగా అమలు చేయాలని కోరారు. బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులుగా వీరవెల్లి శ్రీనివాస్ బీసీల కోసం, బీసీల సమస్యల కోసంపోరాటం, బీసీలు అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని పలువురు అభినందించారు , బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపర్తి సూర్యచంద్రరావు పలువురు ప్రముఖులు ఈ సమావేశంలో కొత్తపేట నియోజకవర్గం నుంచి పాల్గొన్నారులి! బీసీలంతా ఐకమత్యంతో ఏకమై ముందుకు సాగితే, దేశ జనాభాలో 60% వరకు ఉన్న బీసీలకు,, రాజ్యాధికారం ఎంతో దూరంలో లేదని,బీసీ చైతన్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశానికి 139 బీసీ కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు హాజరైనారు. బీసీలను ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. బీసీల ప్రతినిధిగా ఈ సమావేశమునకు గౌరవ ఎంపీ రాజ్యసభ సభ్యులు శ్రీ పాకా సత్యనారాయణ వారి ప్రసంగం ఎంతో గొప్పగా ఆకట్టుకున్నదని పలువురు వారికి అభినందనలు తెలియజేశారు. పలువురు ఏపీ తెలంగాణ వ్యాప్తంగా, రాష్ట్రం నలుమూలల నుంచి ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యలో రావడం చాలా అదృష్టం అని, ఈ సమావేశానికి అధిక సంఖ్యలోబీసీ సంఘాల మహిళలు రావడం మరింత అదృష్టమని, పలువురు బిసి ప్రముఖులు ప్రసంగాలు ఎంతో గొప్పగా ఆకట్టుకున్నాయని . బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, 33% బీసీలకు రాజకీయ చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని, బీసీ మహిళకు, మహిళ రిజర్వేషన్ కోటలో సబ్ కోటా కేటాయించాలని, బీసీలకు రక్షణ చట్టం తేవాలని, ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాయుడు లక్ష్మణరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నపం తెలియజేస్తూ ఉన్నారు


# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ




కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా ఫైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

## ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.

## నివాస్ సినిమా న్యూస్

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.